తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
18 జూలై 2026
పేజీలు : 8

## దిశ సమావేశంలో జిల్లా అభివృద్ధిపై సమగ్ర సమీక్ష

### ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయమే విజయానికి మార్గం: ఎంపీ సురేష్ షెట్కర్




**కామారెడ్డి, ప్రతినిధిజూలై 17 (జనం సాక్షి)**
ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు, జిల్లా దిశ కమిటీ చైర్మన్ సురేష్ షెట్కర్ అన్నారు.శుక్రవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా దిశ (డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) సమావేశంలో ఆయన జిల్లా అభివృద్ధి పనులపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ సురేష్ షెట్కర్ ఆదేశించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. వ్యవసాయం నుంచి రహదారి భద్రత వరకు సమీక్ష వ్యవసాయం, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, విద్య, బ్యాంకింగ్, రహదారులు, రహదారి భద్రత, సంక్షేమ పథకాల అమలుపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**రైతులకు కేంద్ర పథకాలపై అవగాహన**
రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, పంట బీమా, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి వాటి అమలును మరింత వేగవంతం చేయాలని సూచించారు. జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు తాగునీరు, సాగునీటి సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

**వర్షాభావ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి**
ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ప్రతి అర్హుడికి ఉపాధి కల్పించాలని కోరారు.

**సూచనల అమలుకు కార్యాచరణ రూపొందించాలి**
ఎమ్మెల్సీ అంజిరెడ్డి జిల్లా అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ సమావేశంలో వచ్చిన సూచనలను శాఖలు కార్యాచరణ ప్రణాళికతో అమలు చేసి, శాఖల మధ్య సమన్వయం పెంచి అభివృద్ధి పనులను గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వై. గిరి, డీఆర్‌డీఏ పీడీ దామోదర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అధికారి ప్రకాష్ సిరికొండ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ

### విద్యార్థుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ

**సిరికొండ, జులై 17 (జనం సాక్షి):**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిరికొండ మండల ప్రత్యేక అధికారి ప్రకాష్ శుక్రవారం మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల & కళాశాలను సందర్శించి విద్యా కార్యక్రమాలు, వసతి గృహం, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి ప్రత్యేక అధికారికి స్వాగతం పలికి, పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, వసతి గృహ నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరించారు.అనంతరం ప్రత్యేక అధికారి వసతి గృహాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. భోజనం నాణ్యత, తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, విద్యుత్, పడకల సౌకర్యం, వైద్య సేవలు, చదువుకు అవసరమైన వాతావరణంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తదుపరి తరగతి గదులను సందర్శించి విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించారు. విద్యార్థులతో వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాలపై మాట్లాడి, ఉన్నత లక్ష్యాలతో కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించి ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికితీయాలని, విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.
పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, మౌలిక వసతులు, తాగునీటి సదుపాయం, భద్రతా చర్యలు, వంటశాల, భోజనశాల తదితర అంశాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందేలా కృషి చేయాలని సూచించారు.
ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సహకారంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజన సౌకర్యాలు కల్పించేందుకు పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రత్యేక అధికారి సూచనలను అమలు చేసి విద్యార్థులకు మరింత మెరుగైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ప్రకాష్, ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**గంభీరావుపేట జులై 17 (జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని శుక్రవారం రోజు పొన్నాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన భవనంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి, గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్ కు శుభాకాంక్షలు తెలిపి కాలువతో సన్మానించారు గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే విధంగా గ్రామపంచాయతీ వ్యవస్థ పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి సంబంధించిన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, ధార్మిక క్షేత్ర జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి దేవస్థానం కృష్ణ, మైనార్టీ నాయకులు వాజిద్ హుస్సేన్, మండల అధ్యక్షులు కోడె రమేష్, మాజీ అధ్యక్షులు గంట అశోక్, మల్లేష్ యాదవ్ కక్కు దేవేందర్, ప్రసాద్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నాయకపు నరేష్, పొన్నాలపల్లి వార్డ్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 17 (జనంసాక్షి)**
వేములవాడ తూర్పు వీధిలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆషాఢ మాసం బోనాలను తీయడం ఆనవాయితీ. ఈ క్రమంలోశ్రీ మత్తడి పోచమ్మ అమ్మవారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అన్నారు.అమ్మవారి కరుణ కటాక్షంతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని,రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాలు సమాజంలో ఐక్యతను,ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయన్నారు.మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ళ మధ్య శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ఒడిబియ్యం, బెల్లం సాక మొక్కుబడులను చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## ఎల్ ఓసి అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొడ్డు సునీల్

**గన్నేరువరం ,జులై 17 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలంలోని సాంబయ్య పల్లి గ్రామంలో జీల ఎల్లయ్య అనారోగ్య పరిస్థితుల వల్ల హైదరాబాదు లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరగా వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయలు కాగ సాంబయ్య పల్లి గ్రామ సర్పంచ్ రమ్య ఉదయ్ రెడ్డి మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి లక్ష రూపాయల ఎల్ఓసిని ఇప్పించారు. ఎల్ఓసి ఇప్పించినందుకు ఎమ్మెల్యే కి ఎల్లయ్య, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి అనిల్,గన్నేరువరం గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, సాంబయ్య పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు జీల ప్రశాంత్ యాదవ్, నర్సయ్య, గన్నేరువరం గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,మహేష్, మోహన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ అధ్యక్షునిగా వెంకట్ రెడ్డి ఎన్నిక



**గన్నేరువరం, జులై 17 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలంలో ఎలక్షన్ ఆఫీసర్ గా ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ ఏఈ మహేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఎన్నికలు గురువారం సాయంత్రం నిర్వహించారు. గన్నేరువరం పంచాయతీ కార్యదర్శి జి. వెంకట్ రెడ్డి ని మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా పి. రాజేష్ గునుకుల కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యక్షులు గా బి. రజిత, చీఫ్ అడ్వైజర్ గా ఎం. రాకేష్, ఎండి. హనీఫుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కె.ప్రణీత్, ఈ, రాజు, జాయింట్ సెక్రెటరీ గా వి.శ్రీనివాస్,జి.చిరంజీవి, కోశాధికారిగా ఎన్. శ్రీకాంత్, ఈసీ మెంబర్ గా ఎన్. కవిత,టి.ఉపేందర్,ఏ, రాజశేఖర్ రెడ్డి, జి. అరుణ్ కుమార్, బి. కిరణ్ కుమార్, ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విలాసాగర్ గ్రామంలో నూతనంగా ఏడు సీసీ కెమెరాల ఏర్పాటు

### హుజురాబాద్ ఏసిపి మాధవి,జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్

జమ్మికుంట, జులై 17 (జనం సాక్షి):
జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో శుక్రవారం రోజున హుజురాబాద్ ఏసీపి మాధవి,జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ, ఎస్సై ఎన్.రమేష్ గారాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడు సీసీ కెమెరాలను ప్రారంభించారు.అలాగే సీసీ కెమెరాల పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటి ఉపయోగాలను తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# సింగరేణి కళాకారులకు సంగీత వాయిద్య పరికరాలను అందజేయండి

### అర్జీ.2 జిఎం బండి వెంకటయ్యకు వినతి పత్రం అందజేసిన కళాకారులు..



**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్జీ.2 కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు.. సింగరేణి కళాకారులకు సంగీత వాయిద్యాలను ఇప్పించాలని, అదేవిధంగా కలలను ప్రాక్టీస్ చేసుకోవడానికి సిఈఆర్ క్లబ్బులో ఒక గదిని కేటాయించాలని సింగరేణి ఉద్యోగ కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కనకం రమణయ్య, ఉపాధ్యక్షులు బోయిన రాజారాం, ప్రధాన కార్యదర్శి బుంథక్ రాకేష్, సంయుక్త కార్యదర్శి కోల క్రిష్ణ స్వామి, సహాయ కార్యదర్శి తాళ్ల పెల్లి నారాయణ, కోశాధికారి గీసల రామారావు, అరవింద్ కలిసి ఆర్జీ టు జి ఎం బండి వెంకటయ్యకు వినతి పత్రం అందించారు. సింగరేణి కంపెనీలో క్రీడాకారులకు ఆట వస్తువులు, క్రీడా సామగ్రిని ఎన్నో సంవత్సరాల నుండి కంపెనీ అందజేస్తుందనీ, కళాకారులకు మాత్రము ఎలాంటి సంగీత వాయిద్య పరికరాలను, కాస్ట్యూమ్స్ ను అందజేయడం లేదన్నారు. ఉద్యోగ కళాకారులము, ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూనే కంపెనీ సాంస్కృతిక పోటీలలోను, కోల్ ఇండియా స్థాయి పోటీలలోను ఎన్నో పథకాలను సాధించి కంపెనీకి పేరు ప్రఖ్యాతులు తీసుకు వస్తున్నామని, అదే విధంగా సింగరేణి–డే ఉత్సవాలు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు, ప్రతి సంవత్సరం జరిగే రక్షణ వారోత్సవాల కార్యక్రమాలలో కూడా ప్రదర్శనలు ఇస్తూ కార్మిక వర్గాన్ని చైతన్య పరుస్తున్నామన్నారు. కంపెనీ కళాకారులకు కూడా తగిన గుర్తింపును ఇవ్వాలని,ఈసారైనా వార్షిక క్రీడా సాంస్కృతిక పోటీలు ప్రారంభం కాకముందే కళాకారులకు సంగీత వాయిద్యాలను, సాధన చేసుకొనుటకు ఒక గదిని కూడా కంపెనీ కేటాయించాలని కోరారు.జిఎం బండి వెంకటయ్య సానుకూలంగా స్పందించారని వ్యవస్థాపక అధ్యక్షులు కనకం రమణయ్య తెలిపారు.



## ప్రతి అర్హులైన ఓటర్ పేరు జాబితాలో ఉండేలా చూసుకోవాలి కొండూరు రవీందర్ రావు

**ముస్తాబాద్ జులై 17 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం వెంకట్రావు పల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ సురభి దశరథ రావు ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన కార్యక్రమం గ్రామంలో ఎస్ ఐ ఆర్,2026 కార్యక్రమంలో భాగంగా ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఎల్ ఓ లతో కలిసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఓటర్లు తమ పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలను ఓటరు జాబితాలో పరిశీలించుకొని, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు చేసుకోవాలని నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు. సూచించారు. ప్రతి అర్హులైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని, ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ ఐ ఆర్,2026 కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు , గ్రామ సర్పంచ్ సురభి దశరథ రావు , ఉపసర్పంచ్ సాయి, బోయినపల్లి రామారావు , మాజీ సర్పంచ్ లక్ష్మణ్ , గ్రామ శాఖ అధ్యక్షులు మిట్టపల్లి రాజు, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న యువకుడికి '5' లక్షల ఎల్.ఓ.సి.అందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**జనంసాక్షి గంగాధర**
మండలం:ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గంగాధర గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన ఊరడి సాయికుమార్ అనే యువకుడిని శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు మెరుగైన చికిత్స కోసం యువకుడికి '5' లక్షల ఎల్.ఓ.సి.ని అందజేశారు. ఆపదలో ఉన్న పేదింటి యువకుడికి అండగా నిలిచిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# వరుణుడి కరుణ కోసం.. 'కప్పతల్లి' ఆటలు!

### దుండ్రపల్లిలో సర్పంచ్ జంగం అంజయ్య ఆధ్వర్యంలో వినూత్న పూజలు

**బోయిన్‌పల్లి, జూలై 17 (జనంసాక్షి)**
ఆకాశం వైపు కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నా వరుణ దేవుడు కరుణించకపోవడంతో.. విసిగిపోయిన అన్నదాతలు చివరకు ప్రకృతి దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు సంప్రదాయ పద్ధతులను ఆశ్రయించారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, సాగు పనులు వేగవంతం కావాలని ఆకాంక్షిస్తూ బోయిన్ పల్లి మండల పరిధిలోని దుండ్రపల్లి గ్రామంలో సర్పంచ్ జంగం అంజయ్య ఆధ్వర్యంలో రైతులు, గ్రామస్థులు శతాబ్దాల నాటి సంప్రదాయమైన 'కప్పతల్లి' ఆటను ఘనంగా నిర్వహించారు.

**వీధివీధినా 'కప్పతల్లి' ఊరేగింపు**
వానాకాలం సీజన్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించింది. ఈ నేపథ్యంలో సర్పంచ్ జంగం అంజయ్య సమక్షంలో గ్రామంలోని మహిళలు, రైతులు, శ్రేయోభిలాషులంతా ఒకచోట చేరి కప్పతల్లి పూజలను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఒక పెద్ద కప్పను సేకరించి, దానికి పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా అలంకరించారు. పచ్చని వేప కొమ్మలతో ముస్తాబు చేసిన వెదురు బుట్టలో ఆ కప్పను ఉంచి, మంగళ వాయిద్యాలు, కోలాటాల నడుమ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు.



గ్రామస్థులు ఇళ్ల ముందుకు వచ్చి 'కప్పతల్లి' బుట్టపై నీళ్లు కుమ్మరిస్తూ వరుణ దేవుడిని ప్రార్థించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ జంగం అంజయ్య మాట్లాడుతూ.. విత్తనాలు వేసి రోజులు గడుస్తున్నా పదును లేక మొలకలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బావుల్లో, బోర్లలో నీటి మట్టాలు అడుగంటడంతో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉందన్నారు. ప్రకృతి కరుణ కోసం, వర్షాలు సమృద్ధిగా కురిసి ఊరువాడ చల్లగా ఉండాలని కోరుకుంటూ మన పూర్వీకుల నమ్మకం ప్రకారం ఈ కప్పతల్లి ఆటను ఆడడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా దేవతలు కరుణించి వర్షాలు కురిపించాలని ఆయన ఆకాంక్షించారు.
సహజసిద్ధమైన నమ్మకాలు, పల్లె సంస్కృతి ప్రతిబింబించేలా సాగిన ఈ కప్పతల్లి ఆటలో వార్డు సభ్యులు గ్రామానికి చెందిన రైతులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో సాగిన ఈ వినూత్న పూజల అనంతరం వానలు కురిసి తమ పొలాలు పచ్చగా పండాలని గ్రామస్థులు ముక్తకంఠంతో ఆకాంక్షించారు.

# ఈఎస్ఐ ఆస్పత్రి స్థల సేకరణ చేసి నిర్మాణం చేపట్టాలి..

## - డీపీఆర్ 2028లోపు నిర్మాణం చేయకుంటే.. రూ.150 కోట్ల నిధులు వెనక్కి: మద్దెల దినేష్..

## - ప్రధాన చౌరస్తాలో ఈఎస్ఐ అసుపత్రి ఏర్పాటు చేయాలని సంతకాల సేకరణ..

**గోదావరిఖని, జనంసాక్షి:**
పెద్దపల్లి జిల్లా రామగుండం మండల కేంద్రంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి 2018లోనే కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.150 కోట్లు మంజూరు చేసిందని,8సంవత్సరాలు గడిచినా స్థల సేకరణ, నిర్మాణంలో పూర్తిగా నిర్లక్ష్యం జరుగుతోందని స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక ఆరోపించింది.శుక్రవారం వేదిక ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో సంతకాల సేకరణ, నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వచ్ఛంద సంఘాల నాయకులు మద్దెల దినేష్, అయిత శివకుమార్, గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆస్పత్రి స్థల సేకరణ,నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం కాకపోవడంతో అసంఘటిత రంగంతో పాటు లక్షలాది కార్మికులకు వైద్య సేవలు దూరమవుతున్నాయని,వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు ఇప్పటికీ పూర్తిస్థాయి ఈఎస్ఐ ఆస్పత్రి అందుబాటులోకి రాకపోవడం ప్రభుత్వాల, అధికార యంత్రాంగ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించినా జిల్లా స్థాయిలో స్థల సేకరణలో జాప్యం కారణంగా వేలాది మంది కార్మికులు నేటికీ నాణ్యమైన వైద్య సేవలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు.2028 జనవరి 31లోపు డిపిఆర్ తయారు చేసి నిర్మాణం ప్రారంభించకుంటే నిధులు వెనక్కిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.



రామగుండంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం చేసేంత వరకు పోరాటాలు నిరంతరం కొనసాగుతాయని పాలకులను, అధికారులను హెచ్చరించారు. ఈఎస్ఐ హైద్రాబాద్ రీజినల్ కార్యాలయ కమిషనర్ వెంటనే స్పందించి ఈఎస్ఐ నిర్మాణం చేపట్టాలని మద్దెల దినేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేష్‌కుమార్, నగర కౌన్సిల్ సభ్యులు వై.లెనిన్,కాంట్రాక్టు కార్మిక సంఘం నేత ఎంఎ గౌస్, కంకటి రవిగౌడ్, లంక సురేష్, ఇందారపు సునీత,గాధం సరితలక్ష్మి,కొండు రమాదేవి, కంపెల సుశీల, జనగామ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## సలేంద్ర కొమురయ్య యాదవును ఘనంగా సన్మానించిన నేతలు

**సుల్తానాబాద్,జూలై 17(జనంసాక్షి) :**
టిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా నూతనంగా నియామకం అయిన సలేంద్ర కొమురయ్య యాదవ్ ను శుక్రవారం సుల్తానాబాద్ లో అభినందించి ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉస్తేమ్ శ్రీనివాస్ ముదిరాజ్, బొంగోని శంకరయ్య గౌడ్, మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సలేంద్ర కొమురయ్య యాదవ్ పెద్దపల్లి నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా నియమించడం శుభసూచకమని, పెద్దపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ బలోపేతం అవుతుందని తమ ఆశా భావాలను వ్యక్తం చేశారు.తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు బొంగోని శంకరయ్య గౌడ్,తాత సదానందం యాదవ్,కార్తిక్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ ల నియామకం



**సుల్తానాబాద్,జూలై 17(జనంసాక్షి) :**
మండలంలోని పలు సింగిల్ విండో చైర్మన్ ల నియామకానికి అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. మండలంలోని గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ గా కల్లేపల్లి జానీ, కనుకుల సింగిల్ విండో చైర్మన్ గా చిలుక సతీష్, చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ గా గౌరవెల్లి మురళీధర్ రావు. సుద్దాల సింగిల్ విండో చైర్మన్ గా అన్నాడి భాస్కర్ రెడ్డి లు నియామకం అయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ తరగతులు

**రామడుగు(జనంసాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'అన్న అక్క మెంటార్షిప్' కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాల బీకాం, బీబీఏ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులను ప్రారంభించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేశరాజ్‌పల్లి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామడుగు, నాగిరెడ్డిపల్లి పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కోడింగ్, పైథాన్, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్ వంటి అంశాలపై సెప్టెంబర్ 30 వరకు మొత్తం 30 గంటలపాటు శిక్షణ అందించనున్నారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆధునిక సాంకేతికతకు చేరువ చేయడమే లక్ష్యమని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ తెలిపారు. జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్, డాక్టర్ ఎం. మల్లారెడ్డి తదితరులు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుట్టినరోజు కానుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి:**




రామగిరి మండలం చందనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. చింతకింది కృష్ణ-రజిని కూతురు శ్రీనిధి,అలాగే దీటి శ్రీనివాస్ (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) సరిత కుమారుడు రాహుల్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, కంపాస్ బాక్సులు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామగిరి మండల విద్యాధికారి కొమురయ్య, చందనాపూర్ పీజీహెచ్ఎం లక్ష్మి, ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ రాచర్ల శ్రీనివాస్,లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని అధ్యక్షుడు కిషోర్ పాల్గొన్నారు.చింతకింది విశ్వనాథం, ఆయన సతీమణి విజయ హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆనందంగా కానుకలు స్వీకరించారు.



## వేములవాడ రాజన్న ఆలయానికి 21 పోస్టులు..

### - 14 ఏళ్ల తర్వాత పోస్టుల భర్తీ

### - రవీంద్రభారతిలో అభ్యర్థులకు నియామక ఉత్తర్వుల అందజేత

**వేములవాడ, జూలై 17 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ చరిత్రలో తొలిసారిగా రాష్ట్రవ్యాప్తంగా 191 పోస్టులను భర్తీ చేస్తూ రవీంద్రభారతిలో అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి కొండా సురేఖ, ఉన్నతాధికారుల ప్రత్యేక చొరవతో దాదాపు 14 సంవత్సరాల తర్వాత ఈ భారీ నియామక ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఈ 191 పోస్టుల్లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అత్యధికంగా 21 పోస్టులను కేటాయించారు. ఇందులో పరిచారకులు, అర్చకులు, వంట సహాయకులు, సాంప్రదాయ వాద్య కళాకారుల పోస్టులు ఉన్నాయి. ఆలయాల్లో సిబ్బంది కొరతను అధిగమించడం, సంప్రదాయాలను రక్షించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ నియామకాలపై అభ్యర్థులు హర్షం వ్యక్తం చేయగా, వేములవాడ ఈవో రమాదేవి అభ్యర్థులకు ప్రత్యేక వసతులు కల్పించి అభినందనలు తెలిపారు.

## 19న పెద్దపల్లికి ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక..

### - జిల్లా ఎస్సీ, ఎస్టీ ఏవీ అండ్ ఎంసీ మెంబర్స్ సతీష్, రమేశ్..

గోదావరిఖని, జనంసాక్షి:




పెద్దపల్లి జిల్లా కేంద్రానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ,రేణుకుంట్ల ప్రవీణ్,నీలాదేవి,రాంబాబునాయక్ ఈనెల 19న పెద్దపల్లికి వస్తున్నారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపెల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్స్ కవ్వంపెల్లి సతీష్, దావూ రమేష్ మాట్లాడారు.పెద్దపెల్లి జిల్లాకు ఈ నెల 19న ఉదయం 10 గంటలకు ఎస్సీ,ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రేణుకుంట్ల ప్రవీణ్,నీలాదేవి,రాంబాబునాయక్ విచ్చేస్తున్నారని వారు పేర్కొన్నారు.సమావేశంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఉంటారని,పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా దళిత, గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎస్సీ,ఎస్టీ కమిషన్, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సోదరులు, ఎమ్మార్పీఎస్ సోదరులు, మాల మహానాడు సోదరులు, దళిత సంఘాల నాయకులు, ఎస్సీ,ఎస్టీ సోదరులు విద్యార్థి నాయకులు,విద్యావంతులు,మేధావులు సమావేశాల్లో పాల్గొని దళిత,గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పెద్దపెల్లి జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కవ్వంపెల్లి సతీష్, దావూ రమేష్ కోరారు.

# సామాజిక న్యాయమే నా లక్ష్యం

## -నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తాం

## -తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇన్‌చార్జ్ సలేంద్ర కొమరయ్య



**పెద్దపల్లి,జూలై 17(జనంసాక్షి) :**
పెద్దపల్లి రాజకీయాల్లో బలమైన ముద్రవేసే దిశగా తెలంగాణ రక్షణ సేన అడుగులు వేస్తోంది.పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమరయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఈ కీలక బాధ్యతలను తనకు అప్పగించిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, బీసీల పక్షపాతిగా ఆమె చేస్తున్న కృషిని కొనియాడారు. గురువారం అధికారికంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సలేంద్ర కొమరయ్య మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా జిల్లాలో అగ్రవర్ణాల నాయకత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటూ,అణచివేత ధోరణిని అవలంబించిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక బీసీ బిడ్డకు పెద్దపల్లి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడం ద్వారా కవిత సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని,బీసీలకు 50 శాతం రాజకీయ వాటాను కల్పిస్తామన్న ఆమె హామీ వెనుకబడిన వర్గాలకు కొత్త ఆశను కల్పించిందని ఆయన పేర్కొన్నారు.పార్టీ అధినేత్రి కవిత నాయకత్వంలో వెనుకబడిన తరగతుల కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పాంచజన్యం పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా అయితే వెనకడుగు వేయకుండా పోరాటం చేశామో,అదే స్ఫూర్తితో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి వచ్చే వరకు పార్టీ అధినేత్రి కవితకు అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.నియోజకవర్గంలోని ఉద్యమకారులు, బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంఘాలన్నింటినీ సమన్వయం చేసుకుంటూ,పార్టీ పిలుపు మేరకు తెలంగాణ రక్షణ సేన పార్టీని పెద్దపల్లిలో శక్తివంతమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దుతామని సలేంద్ర కొమరయ్య ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమరయ్య నియమించడం పట్ల ఆ పార్టీ జిల్లా నాయకులు,బీసీ సంఘం నేత ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు.అనేక ఉద్యమాల్లో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని,పార్టీ బలోపేతానికి సలేంద్ర కొమరయ్య అందించిన సహకారం అభినందనీయమని కొనియాడారు.ఆయన నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొంటూ,జిల్లా రక్షణ సేన శ్రేణుల తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలోబొంగోని శంకరయ్య గౌడ్,ఉస్తాం శ్రీనివాస్ ముదిరాజ్, బొంకూరి సుభాష్,కల్వల తిరుపతి,చిట్టుమల్ల హనుమాండ్లు, చిలుక ఆనంద్,గడ్డం వెంకటేష్,ఎంచెర్ల స్వామి,పిల్లి శివ,పల్లె శ్రీనివాస్,మేకల శ్రీనివాస్,రాజ్ కుమార్ యాదవ్, విశ్వతేజ,కల్వల రవీందర్, కారుపాకాల రాజేందర్,కారుపాకాల రమేష్ తదితరలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి

**సుల్తానాబాద్,జూలై 17(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటిన స్థానిక ఇండియన్ పబ్లిక్ స్కూల్ (ఐపీఎస్) విద్యార్థి ఎం. సంప్రీత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 12న సుల్తానాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జరిగిన 1000 మీటర్ల పరుగు పందెంలో సంప్రీత్ గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటాడు.ఈ విజయంతో ఈ నెల 18న మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే అర్హతను దక్కించుకున్నాడు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించి పాఠశాలకు, సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సత్యం, సతీష్ జ్యోతి తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## ఆరు తడి పంటలపై రైతులకు అవగాహన

**సుల్తానాబాద్,జూలై 17(జనంసాక్షి) :**
ఆరుతడి పంటలపై రైతులు, దృష్టి సారించి, పంటలు సాగు చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు టెక్నికల్ కాంతారావు తెలిపారు.శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలలో ఎల్ నినో ప్రభావం ఆరుతడి పంటల సాగు ప్రాముఖ్యత అనే అంశం పై గొల్లపల్లి, కొదురుపాక, సుద్దాల ,చిన్న బొంకూర్, మియాపూర్,కాట్నపల్లి,కనుకుల గ్రామ పంచాయతీ ల లో రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులకు కారణమైన ఎల్ నినో పై వివరించారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడానికి ఆయిల్ పామ్, లేదా ఆరుతడి పంటలైన కంది, పెసర, మినుము, ఆముదం తృణధాన్యాల వైపు మొగ్గు చూపాలని అన్నారు. భూగర్భ జలాలు ఇంకా క్షీణ దశకు చేరుకునే అవకాశం ఉన్నందున రైతు పంట ప్రణాళికను తగ్గించు కోవాలని 4 ఎకరాలు వరి వేసే రైతు 1 ఎకరానికి ప్రణాళికలు సిద్ధ చేసుకోవాలని కాళీ విస్తీర్ణంలో ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారీ ఆనంద్ రావు వివిధ గ్రామాలలో గ్రామ సర్పంచులు ఉపసర్పంచ్లు వ్యవసాయ విస్తరణ అధికారులు దేవరకొండ ప్రశాంత్,అనూష,రవితేజ,రాజు,అనూష,పంచాయతీ కార్యదర్శులు రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు ఆగస్టు 3 వరకు గడువు పొడిగింపు**

**- ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారం నింపి బీఎల్‌వోలకు అందజేయాలి**

**- ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,జూలై 17(జనంసాక్షి) :
రాష్ట్రంలో నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి పంట సాగుకు దూరంగా ఉండి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, అలాగే భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సూచించారు.శుక్రవారం ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కొలనూర్ గ్రామపంచాయతీలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కొలనూర్ గ్రామంలో రైతులతో సమావేశమై పంట మార్పిడిపై అవగాహన కల్పించి పంట పొలాలను సందర్శించారు. అలాగే ఓదెల జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల,మోడల్ స్కూల్ ఊ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి,అనంతరం నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువును లిలిఆగస్టు 3లిలి వరకు పొడిగించిందన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించి పూర్తిగా నింపించి తిరిగి సేకరించాలని ఆదేశించారు. ఓటర్లు కూడా ఫారాలను త్వరితగతిన పూర్తి చేసి బీఎల్‌వోలకు అందించాలని సూచించారు. వివిధ రాజకీయ పార్టీల బీఎల్‌ఏలు, వాలంటీర్లు, సామాజిక కార్యకర్తలు ఓటర్లకు ఫారాలు సక్రమంగా ని ం ప్ ఉ్ ం ం లో స హ క రి ంచా ల ని కోరారు.రాష్ట్రంలో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వ ం ్ష ఎా త ్ ం నమోదవుతుండటంతో ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గాయని, గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి సాగును పూర్తిగా నివారించి చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.ప్రభుత్వం అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచిందని, వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకొని వారి సూచనల మేరకు సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.ఓదెల జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల, మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలనులి పరిశీలించిన సందర్భంగా ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. విద్యా సంవత్సరానికి రూపొందించిన ప్రణాళిక ప్రకారం సిలబస్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ప్రతి విద్యార్థికి అన్ని సబ్జెక్టులపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని సదుపాయాల గురించి వివరాలను తెలుసుకున్నారు.విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు బోధన అందించాలని ఆదేశించారు.ఓదెల మండల కేంద్రంలోని నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించి భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయని, మిగిలిన చిన్నచిన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,ఓదెల తహసీల్దార్ వనజ, వ్యవసాయ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన బిజెపి నేతలు

**సుల్తానాబాద్,జూలై 17(జనంసాక్షి) :**
ఎస్ ఐ ఆర్,ప్రక్రియలో భాగంగా మండలంలోని పలు బూత్‌లను బిజెపి నాయకులు సందర్శించారు. మండలంలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మండల ఇంచార్జి, జిల్లా ఉపాధ్యక్షులు కాసగోని నిర్మల, జిల్లా నాయకులు సొదరి మహేందర్ యాదవ్ లు 231,232,233,234,235,236 నీరుకుల్ల, గట్టెపల్లి, కదంబాపూర్ గ్రామాలు సందర్శించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో ఓటరు జాబితా సవరణ పనులు, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల మార్పులు, తొలగింపులు తదితర అంశాలపై పరిశీలించారు.అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు, బి ఎల్ ఎ రెండు, పార్టీ కార్యకర్తలతో సమావేశమై ఎస్ ఐ ఆర్, ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు



తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొల్లూరి సంతోష్ కుమార్, కోట నాగేశ్వర్, ఆకుల శ్రీనివాస్, పొన్నం శ్రీనివాస్, ఈర్ల సురేష్ నల్లవెల్లి సతీష్, కారెంగుల హరీష్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడ్ల గోదాముకు భూమి పూజ చేసిన కేకే మహేందర్‌రెడ్డి



ఎల్లారెడ్డిపేట, జూలై 17, (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రజల రక్తాన్ని త్రాగి తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో కేసిఆర్, కేటిఆర్, హరీష్‌రావు, కవితక్కలు కోట్లకు పడగలెత్తినారని సిరిసిల్ల శాసన సభ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బాకుర్‌పల్లి గ్రామంలో 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న వడ్ల గోదాముకు లక్ష డెబ్బై వేలతో నిర్మించనున్న కంపోస్ట్ షెడ్డుకు శుక్రవారం సర్పంచ్ బొడ్డు జయశ్రీ భాగ్యరాజ్, ఏఎంసి చైర్మన్ షేక్ సబేర బేగం, ఉపసర్పంచ్ పడిగెల రవీందర్ గుప్తాతో కలిసి కేకే మహేందర్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడ రాంరెడ్డి, డైరెక్టర్లు మెండె శ్రీనివాస్, గుల్లపల్లి లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు బాపురెడ్డి, ఉపసర్పంచ్ జజ్జరి దేవేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారి బాల్‌రెడ్డి, నంది కిషన్, గుర్రాల రాజిరెడ్డి, దండు శ్రీనివాస్, ముదిరాజ్ నమిలికొండ సత్తయ్య, సత్యనారయణలు పాల్గొన్నారు.




మిషన్ భగీరథ నీళ్లు వృధా..
పట్టదా అధికారులకు ఈ వ్యధా..
జనంసాక్షి

## జనంసాక్షి కథనానికి స్పందన

### మరమ్మత్తులు చేయించిన అధికారులు

పెద్ద కొడప్గల్ జూలై 17 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని రహదారి పక్కన మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీళ్లు వృధా పోవడంతో జనంసాక్షి పత్రికలో "మిషన్ భగీరథ నీళ్లు వృధా... పట్టదా అధికారులకు ఈ వ్యాధా..." అనే శీర్షికతో శనివారం కథనం ప్రచురితమైంది. స్పందించిన మిషన్ భగీరథ అధికారులు శుక్రవారం పైపులైన్ మరమ్మత్తు చేయించారు. సుమారు గత మూడు సంవత్సరాల నుంచి వృధాగా పోతున్న నీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించిన జనంసాక్షి పత్రికకు అభినందనలు తెలుపుతున్నారు.



## బీజేపీకి షాక్.. కాంగ్రెస్‌లో చేరిన తూంపల్లి సర్పంచ్ రాజేందర్

సిరికొండ, జూలై 17 (జనం సాక్షి): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో బీజేపీకి చెందిన తూంపల్లి గ్రామ సర్పంచ్ జింక రాజేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ జింక రాజేందర్‌తో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విశ్వసించి పార్టీలో చేరిన సర్పంచ్ రాజేందర్‌తో పాటు కార్యకర్తలను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి వర్గానికీ చేరుతున్నందున ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. తూంపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సంపత్ రెడ్డి, ఫోరం ఉపాధ్యక్షుడు, తూంపల్లి ఉప సర్పంచ్ అయినాల శ్రీకాంత్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తెడ్ల లక్ష్మణ్, గోప్య నాయక్ తాండా రవి, శివతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళా రైతులకు ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక ప్రోత్సాహకం:కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,జూలై 17(జనంసాక్షి) : ఎల్‌నినో ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఒంటరి మహిళా రైతులకు ఆయిల్ పామ్ సాగు పై ప్రత్యేక ప్రోత్సాహకం అందిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా నాణ్యమైన మొక్కల సరఫరాతో పాటు అంతర పంటల సాగు,తోట నిర్వహణ కోసం నాలుగు సంవత్సరాల పాటు ప్రభుత్వం రాయితీలు అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ పంట ద్వారా రైతులు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో పట్టా భూమి కలిగి ఆయిల్ పామ్ సాగు చేయదలచిన ఒంటరి మహిళా రైతులకు ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం అందించే నాలుగు సంవత్సరాల రాయితీలతో పాటు, రైతుకు అయ్యే అదనపు వ్యయాన్ని జిల్లా కలెక్టర్ ఆధీనంలోని నిధుల ద్వారా ప్రత్యేక రాయితీగా అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించడం, రైతులను ప్రత్యామ్నాయ లాభదాయక పంటల వైపు ప్రోత్సహించడం, అలాగే ఒంటరి మహిళలను ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ ప్రత్యేక ప్రోత్సాహకాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ఒంటరి మహిళా రైతులు ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ సాగు చేపట్టి ప్రభుత్వం



అందిస్తున్న రాయితీలను పొందాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సమీప ఉద్యాన శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.



## రూ. 3 కోట్లతో బందంపల్లి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం

- తీగల వంతెన కూడా నిర్మిస్తాం
- చెరువు కట్ట అభివృద్ధికి అదనంగా నిధులు తీసుకొస్తాం
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు

పెద్దపల్లి,జూలై 17(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బందంపల్లి వద్ద ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3 కోట్లతో నిర్మించబోయే మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెద్దపల్లి ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు రూ. 3 కోట్ల నిధులతో బంధంపల్లి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ పనులు పరిశీలించిన సమయంలో చెరువు కట్ట వద్ద మరింత సుందరంగా ఉండేందుకు తీగల వంతెన కూడా నిర్మాణం చేపడతామని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించడం జరిగిందని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులను నాణ్యతగా చేపట్టాలని నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని గుత్తేదారునికి సూచించడం జరిగిందని పెద్దపల్లి ప్రజలకు రానున్న రోజుల్లోనే మినీ ట్యాంక్ బండ్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు స్థానిక కౌన్సిలర్,పురేళ్ళ శైలజా సుధాకర్,సంబంధిత ఇరిగేషన్ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య మహాసభ ఈసీ మెంబర్‌గా బొమ్మ శ్రీధర్

### - ఘనంగా సన్మానించిన వాసవి మిత్రమండలి

వేములవాడ, జూలై 17 (జనంసాక్షి): వేములవాడలో వాసవి మిత్రమండలి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎగ్జిక్యూటివ్ ఈసీ మెంబర్‌గా నియమితులైన మిత్రమండలి సభ్యుడు పట్టణానికి చెందిన బొమ్మ శ్రీధర్‌ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిత్రమండలి సభ్యులు మాట్లాడుతూ, బొమ్మ శ్రీధర్‌ను ఈసీ మెంబర్‌గా నియమించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు, ఇందుకు సహకరించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బుస్స దశరథం, తాటికొండ పవన్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ?మిత్రమండలి సభ్యుడు కటకం నాగరాజు మాట్లాడుతూ, బొమ్మ శ్రీధర్ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం, సమాజ సేవా కార్యక్రమాల కోసం తన వంతు కృషి చేస్తూ సంఘం అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు తాటికొండ పవన్ కుమార్, గజవాడ నాగరాజు, నగుబోతు రఘురామ్, చేపూరి సురేష్, కోటగిరి రాజేందర్, బిక్కు మల్ల రాజు, గంప పండరినాథ్, నూకల శ్రీనివాస్, గుండా అశోక్, రామిని శ్రీనివాస్, పాత గిరిధర్, పుల్లూరి శ్రీధర్, మేడిశెట్టి రాజు, తాటికొండ రాంబాబు, రంగం శ్రీనివాస్, సిద్దంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన

వేములవాడ, జూలై 17 (జనంసాక్షి): వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు కూచిపూడి నృత్యంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి రాజశ్రీ హ్యాల్ల హాజరై విద్యార్థులను అలరించేలా అద్భుత ప్రదర్శన ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు కూచిపూడి నృత్యంలో ప్రాథమికాంశాలపై శిక్షణ ఇచ్చారు. ?రాజశ్రీ హ్యాల్ల తన నృత్య ప్రదర్శన ద్వారా నవరసాలు, ముఖ హావభావాలను పండించి వీక్షకులను మంత్రముగ్దులను చేశారు. ముఖ్యంగా ఆమె తాంబూలంపై నిలబడి చేసిన ప్రత్యేక నృత్య ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ?ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, మన సాంస్కృతిక కార్యక్రమాలపైన కూడా ఆసక్తిని పెంపొందించుకుని ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం కూచిపూడి కళాకారిణి రాజశ్రీ హ్యాల్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, సలాం, కోటేశ్వర్, శ్రీలత, స్వరూప, రమాదేవి, చంద్రమౌళి, సంపత్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.



# బస్టాండ్‌లో జలమయం..

## ప్రయాణికుల నరకయాతన

## వర్షపు నీరు నిల్వతో తీవ్ర అవస్థలు

## పట్టించుకోని అధికారులు



**కామారెడ్డి, జూలై 17 (జనంసాక్షి)**
కామారెడ్డి బస్టాండ్ ఆవరణలో వర్షపు నీరు భారీగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్‌లోకి వచ్చే, వెళ్లే మార్గాలు నీటితో నిండిపోవడంతో ప్రయాణికులు బురదలో నడుస్తూ అవస్థలు పడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే బస్టాండ్‌లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రతి వర్షానికీ ఇదే పరిస్థితి నెలకొంటోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు నిలిచిపోవడంతో దోమలు, దుర్వాసన పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన సంబంధిత అధికారులు మాత్రం సమస్యను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పుకునే అధికారులు బస్టాండ్‌లో నీరు నిల్వ కాకుండా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే నిల్వ నీటిని తొలగించి, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రజలు, ప్రయాణికులు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి బస్టాండ్‌ను పరిశుభ్రంగా, ప్రయాణానికి అనువుగా మార్చాలని కోరుతున్నారు.






## ఎల్లారెడ్డిలో వర్షాల కోసం ప్రత్యేక దువా..

## అల్లాహ్ కరుణ కోసం ముస్లిం సోదరుల ప్రార్థనలు

కామారెడ్డి ప్రతినిధి జూలై 17( జనంసాక్షి)
రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, చెరువులు, కుంటలు నిండిపోవాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రత్యేక సలాతుల్ ఇస్తిస్కా (వర్ష ప్రార్థన) నిర్వహించారు.నమాజ్ అనంతరం అల్లాహ్‌ను వేడుకుంటూ దేశ ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని, కరువు తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని హృదయపూర్వకంగా దువా చేశారు. అల్లాహ్ తన అపార కరుణతో సమృద్ధిగా వర్షాలు ప్రసాదించి రైతుల కష్టాలు తొలగించాలని, పంటలు పుష్కలంగా పండాలని అందరూ మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ప్రాంతానికి చెందిన భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు, మత పెద్దలు, యువకులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యవర్గం ఏర్పాటు



కమ్మర్పల్లి జులై 17(జనంసాక్షి)
మండల కేంద్రంలోని హాసకొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల శ్రీకాంత్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం శుక్రవారం రోజున నిర్వహించి గ్రామ శాఖ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులుగా చిన్నవేల శ్రీనివాస్, సెక్రెటరీ ఎదుల రాజు,కోశాధికారి రాధారపు సాయన్న,కార్యదర్శి అల్లకుంట శేఖర్, ప్రధాన సలహాదారు సిహెచ్.గంగాధర్,మేడం రమేష్, కనుక గంగన్న గ్రామ శాఖ కార్యవర్గంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం తీసుకొస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేరువయ్యేలాగా కృషి చేస్తూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్ గ్రామ సర్పంచ్ రేవతి గంగారెడ్డి ఉపసర్పంచ్ మనోహర్,కిసాన్ కేత్ ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్,జిల్లా నాయకులు దేవేందర్ పార్టీ నాయకులు శ్రీనివాస్,మురళి,బుచ్చి మల్లయ్య,లింగారెడ్డి,శ్రీనివాస్, మహేందర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ కార్యక్రమాలతో హిందువుల్లో ఐక్యత

## రథయాత్రను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 17: జనం సాక్షి ఇస్కాన్ చేపడుతున్న కార్యక్రమాలతో హిందువుల్లో ఐక్యత పెరుగుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నిజామాబాద్ ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాధుని రథయాత్రను శుక్రవారం నగరంలోని గంజి కమాన్ వద్ద ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా నిజామాబాద్ ఇస్కాన్ నగరంలో రథయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. వారం రోజులపాటు జగన్నాథుడు, సుభద్రాదేవి, బలరామకృష్ణుడి ప్రతిమల మండపాన్ని ఏర్పాటు చేసి పూజించడం సంతోషకరమన్నారు. ప్రతి సంవత్సరం ఇస్కాన్ సేవలు ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల బోధన్ లో ఇస్కాన్ ఆలయాన్ని నిర్మించడానికి స్థల సేకరణ జరిగిందని గుర్తు చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోనూ పెద్ద ఆలయం నిర్మించేలా కృషి చేయాలన్నారు. హనుమాన్ జయంతి గణేష్ నిమజ్జనం తర్వాత ఇస్కాన్ రథయాత్రకు ఆదరణ పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ కూరగాయల ఉమారాణి, నిజామాబాద్ ఇస్కాన్ అధ్యక్షులు సిద్ధ బలరామయ్య, కార్పొరేటర్ లు బంటు ప్రీతి ప్రవీణ్, నాగోల్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, పసునూరి రాము, ప్రసూన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సత్యశోధక్ పాఠశాలలో "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం

## విద్యార్థులతో మొక్కలు నాటించి పర్యావరణ పరిరక్షణకు ప్రిన్సిపాల్ నర్సయ్య శ్రీకారం

**సిరికొండ, జులై 17 (జనం సాక్షి):**
పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల బాధ్యతా భావాన్ని పెంచే ఉద్దేశంతో సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ ఇంటి వద్ద ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకునేలా ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులు తాము నాటిన మొక్కతో తమ అమ్మతో కలిసి ఫోటో తీసి పాఠశాలకు పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల తరఫున సర్టిఫికెట్లు అందజేసి వారిని ప్రోత్సహిస్తున్నారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నర్సయ్య మాట్లాడుతూ..





"చెట్లు ప్రకృతికి ఆభరణాలు మాత్రమే కాదు.. మనిషి జీవితానికి ఆధారం. చెట్లు కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించి ప్రాణవాయువును అందిస్తాయి. వాతావరణ సమతుల్యతను కాపాడటంలో, వర్షాలు సకాలంలో కురవడంలో, భూగర్భ జలాల పెంపులో చెట్ల పాత్ర ఎంతో కీలకం. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉంది" అని అన్నారు.
"మొక్కలు నాటడం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా వాటి సంరక్షణను జీవితంలో భాగంగా చేసుకోవాలి. విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్‌లో మంచి పర్యావరణ పరిరక్షకులుగా ఎదుగుతారు. ఒక విద్యార్థి ఒక మొక్కను పెంచడం ద్వారా తన కుటుంబానికి, సమాజానికి ఎంతో మేలు చేసినట్లవుతుంది" అని తెలిపారు.
ఈకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అవుతున్నారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ మరిన్ని మొక్కలు నాటించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటామని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది. సత్యశోధక్ పాఠశాల చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం విద్యార్థుల్లో ప్రకృతి ప్రేమను పెంపొందించడంతో పాటు పచ్చని భవిష్యత్ నిర్మాణానికి దోహదపడుతుందని పలువురు అభినందిస్తున్నారు.

# భూంపల్లి సర్పంచ్, వార్డు సభ్యుడు కాంగ్రెస్‌లో చేరిక

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం



**సదాశివనగర్, జూలై17 (జనంసాక్షి):** సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్, వార్డు సభ్యుడు బండ శ్రీను శుక్రవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, ప్రస్తుతం ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకత్వంపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. భూనీపల్లి గ్రామానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళా సంఘ భవనం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## 1.90 లక్షల విలువైన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 17 జనం సాక్షి** పేదింటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఆడబిడ్డలుగా చూసుకుంటున్నారని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 1.90 లక్షల విలువగల 190 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో పేదింటి మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని, మహిళలు తన కాళ్లపై తాము నిలబడేలా అన్ని రంగాలలో మహిళలకు అధిక ప్రాధాన్యత నిస్తుందని, రూరల్ మండలాలకు నూతనంగా మహిళా సంఘాలకు ఏడు బస్సులను అందజేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్లలో కూడా పారదర్శకతను పాటిస్తూ అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజులలో భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం 75 గజాల జాగాను కొనుగోలు చేసి అందులో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లో ఉన్న ప్రతి కార్యకర్త సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పూర్తిగా అర్థమయ్యేటట్లుగా వివరించాలని తెలిపారు. ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియ నమోదు చేసుకుని వారు కూడా తప్పకుండా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎఎంసి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, అన్ని మండలాల కార్యకర్తలు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జాగిర్యాల్ గ్రామ సర్పంచ్ గడాల ప్రసాద్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

**భీంగల్ రూరల్,జులై 17 (జనం సాక్షి)** భీంగల్ మండలంలోని జాగిర్యాల్ గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడాల ప్రసాద్ మాట్లాడుతూ,ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి చుట్టు పక్కల ఉన్న గుంతలలో వర్షపు నీరు నిల్వ ఉంటే ఆ నీటిని వెంటనే తొలగించాలని సూచించారు. నిల్వ ఉన్న వర్షపు నీటీవలన విషజ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని గ్రామ ప్రజలకు వివరించారు.

ఈ అవగాహనా కార్యక్రమం లో గ్రామ పాలక వర్గం, ఆశ వర్కర్స్, అంగన్ వాడి టీచర్లు, పారిష్యుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.





## ఎల్లారెడ్డిలో వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు ముస్లిం సోదరుల

ఎల్లారెడ్డి (జనం సాక్షి )జూలై 17:

రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, చెరువులు, కుంటలు నిండిపోవాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రత్యేక సలాతుల్ ఇస్తిస్కా (వర్ష ప్రార్థన) నిర్వహించారు.

నమాజ్ అనంతరం అల్లాహ్‌ను వేడుకుంటూ దేశ ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని, కరువు తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని హృదయపూర్వకంగా దువా చేశారు.

అల్లాహ్ తన అపార కరుణతో సమృద్ధిగా వర్షాలు ప్రసాదించి రైతుల కష్టాలు తొలగించాలని, పంటలు పుష్కలంగా పండాలని అందరూ మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ప్రాంతానికి చెందిన భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు, మత పెద్దలు, యువకులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.

# మాచారెడ్డి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సంతోష్ రెడ్డికి అభినందనలు

## షబ్బీర్ అలీని కలిసిన కాంగ్రెస్ సర్పంచులు..

## అభివృద్ధి సమస్యలపై వినతి

కామారెడ్డి ప్రతినిధి జూలై 17 (జనంసాక్షి):

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాచారెడ్డి గ్రామ సర్పంచ్ శ్రీ సంతోష్ రెడ్డిని మాచారెడ్డి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మండలంలోని సర్పంచులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై షబ్బీర్ అలీ గారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మాచారెడ్డి మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను సర్పంచులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఓర్పుగా విన్న ఆయన సంబంధిత శాఖల అధికారులతో వెంటనే సమన్వయం చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు ప్రజలతో నిరంతరం మమేకమై గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్, సర్పంచులు కేతావత్ కాంలు, కేలోత్ పద్మ స్వామి, మాలోత్ వసంత శివాలాల్, మాలోత్ సంతోష్, బానోత్ శ్రీరామ్, మాలోత్ రుక్కి చంద్రునాయక్, భూక్యా రాజవ్వ, మరుపాక అంజమ్మ లక్ష్మీరాజం, లావణ్య రాజకుమార్, అనిల్, బన్నీ, సంతోష్ రెడ్డి, లక్ష్మి మల్లారెడ్డి, మమత రమేష్ రెడ్డి, సునీత శంకర్, శిల రవికుమార్, మాన్ సింగ్, సదర్, శ్రీనివాస్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పచ్చని వజ్జేపల్లి తండా లక్ష్యంగా వనమహోత్సవం

## అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా మొక్కలు నాటిన సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్



**సదాశివనగర్, జూలై 17(జనంసాక్షి)** పర్యావరణ పరిరక్షణతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సదాశివనగర్ మండలం వజ్జేపల్లి తండా సర్పంచ్ సంధ్య?విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం తండాలో అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా హనుమాన్ ఆలయం పరిసరాల్లో ఉప సర్పంచ్ రవీందర్తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం లక్ష్యాలను గ్రామస్థులందరి సహకారంతో పూర్తి స్థాయిలో సాధిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, అది పెరిగే వరకు సంరక్షించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీజ, వార్డు సభ్యులు అశోక్, లక్ష్మణ్, లక్ష్మి, లలిత, పన్ని, నాజీ, దేవిసింగ్, గంగారాం నాయక్, పిర్యా, ఫూల్‌సింగ్, మోతిరాం తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద వాల్గొట్‌లో 10 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ

**సిరికొండ, జులై 17 (జనంసాక్షి):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం పెద్ద వాల్గొట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఎంపికైన 10 మంది లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ రావు శుక్రవారం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ తలకట్ల రాము, గ్రామ కార్యదర్శి రాజు పాల్గొని ప్రొసీడింగ్స్‌ను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రొసీడింగ్స్ అందుకున్న లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించి, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ నుంచి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.




ఉపసర్పంచ్ తలకట్ల రాము మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే సిమెంట్ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అలాగే ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక కూడా సులభంగా లభించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు ఎలాంటి ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకుంటే ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరుతుందని అన్నారు.

గ్రామ కార్యదర్శి రాజు లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అనంతరం చేపట్టాల్సిన ప్రక్రియ, నిర్మాణానికి సంబంధించిన మార్గదర్శకాలను వివరించారు.

ఈ సందర్భంగా గణపురం లక్ష్మి, అజ్జపల్లి లక్ష్మి, కర్ణం పోసాని, గంటజీ లత, గద్దల సాయమ్మ, సుర నర్సవ్వ, తంస మమత, గుద్దేటి శ్రీలత, గుద్దేటి నడ్పి రాజయ్య, నజియాలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలు మౌలిక వసతుల కల్పనకు కృషి

**కామారెడ్డి ప్రతినిధి జులై 17 (జనంసాక్షి)**

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశానికి విచ్చేసిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) సురేష్ శెట్కర్ కి కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ శాలువా కప్పి, ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో చైర్‌పర్సన్ ఎంపీ గతో మాట్లాడుతూ.. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను, మౌలిక వసతుల కల్పనను మరియు పట్టణంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎంపీ సురేష్ శెట్కర్ సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గజ్యా నాయక్ తండా డ్రైనేజీ సమస్య పరిష్కారానికి హామీ

### టీపీసీసీ జనరల్ సెక్రటరీని కలిసి సమస్యలు వివరించిన సర్పంచ్ రావుల వినోద్ ప్రభాకర్

**కామారెడ్డి ప్రతినిధి జూలై 17 (జనంసాక్షి):**

గజ్యా నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ రావుల వినోద్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం నేడు టీపీసీసీ జనరల్ సెక్రటరీని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా గ్రామంలో అత్యవసరంగా అవసరమైన రెండు వైపులా డ్రైనేజీ నిర్మాణం అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు.గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాకాలంలో మురుగు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని సర్పంచ్ వివరించారు. దీనిపై టీపీసీసీ జనరల్ సెక్రటరీ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మరో రెండు మూడు రోజుల్లో గజ్యా నాయక్ తండా గ్రామపంచాయతీని స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలిస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్షపతి, వార్డు సభ్యుడు ప్రకాష్, బుక్య శంకర్ నాయక్, ప్రకాష్ నాయక్, లవుడియా అనిల్, సురేష్, నందు, గణేష్, బుక్య రాజు నాయక్, సంతోష్, సంజీవ్, కళ్యాణ్, ప్రకాష్ జి, మహేష్ గౌడ్, రవి గౌడ్, బాల గౌడ్, ఆర్. విజయ్, చంద్రం, పాముల దేవరాజ్ గౌడ్, రైడర్ రాజు, శ్రీకాంత్, గంగుల సతీష్, నరేష్, కాకులగుట్ట లడ్డు బాబు తదితరులు పాల్గొన్నారు.









### అరుతడి పంటల సాగుకు

# రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి

### మండల వ్యవసాయ అధికారి దేవేంద్ర

**కామారెడ్డి, ప్రతినిధిజూలై 17 (జనం సాక్షి)**

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగయ్యే అరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి (ఏవో) దేవేంద్ర సూచించారు.రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యతను అంచనా వేసుకుని పంటల ఎంపిక చేసుకోవాలని ఆయన తెలిపారు. అధిక నీటి అవసరం ఉన్న పంటల కంటే జొన్న, సజ్జలు, రాగులు, కందులు, పెసలు, మినుములు, శనగ వంటి అరుతడి పంటలను సాగు చేస్తే తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.

విత్తనాల ఎంపికలో నాణ్యమైన ధృవీకరించిన విత్తనాలనే ఉపయోగించాలని, వ్యవసాయ శాఖ అధికారులు సూచించే ఆధునిక సాగు పద్ధతులను రైతులు పాటించాలని దేవేంద్ర సూచించారు. అలాగే పంటలకు అవసరమైన ఎరువులు, పురుగుమందులను శాస్త్రీయ సలహాల మేరకు మాత్రమే వినియోగించాలని చెప్పారు.

వ్యవసాయ శాఖ అందిస్తున్న పథకాలు, రాయితీలు, సాంకేతిక సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తగిన సూచనలు తీసుకుని సాగు చేపట్టాలని సూచించారు.

రైతులు నీటిని పొదుపుగా వినియోగిస్తూ, శాస్త్రీయ విధానాలను అనుసరించడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచుకోవడంతో ఆదాయాన్ని కూడా మెరుగుపరుచుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి దేవేంద్ర పేర్కొన్నారు.




# కాంగ్రెస్...కమిషన్ ల సర్కారు

### ఫీజు రియంబర్స్మెంట్ ఇచ్చేవరకు పోరాటం

### ఇందూరు రణభేరిలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 17: జనం సాక్షి**

రాష్ట్రంలో కమిషన్ ల సర్కారు కొనసాగుతుందని, ప్రతి పనిలో పర్సంటేజీలు తీసుకుంటున్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ఆవేదన వ్యక్తం చేశారు.ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ధర్నాచౌక్ లో ఇందూరు రణభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడంలో ఫీజు రియంబర్స్మెంట్ పథకం ఎంతో కీలకమైందన్నారు. ఇలాంటి పథకానికి రేవంత్ రెడ్డి సర్కారు తూట్లు పొడుస్తూ రద్దు చేసే దిశగా కుట్రలు పన్నుతుందన్నారు. రాష్ట్రంలో సుమారు రూ.12 వేల కోట్లు బకాయిలు ఉన్నా..స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ అవినీతి విధానాల వల్ల రాష్ట్రంలో 14 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం గందరగోళంగా మారిందన్నారు. బడుగు బలహీన వర్గాలను శాశ్వతంగా అణచివేసే కుట్ర ఫీజు రియంబర్స్మెంట్ను నిర్వీర్యం చేసి నోటికాడి ముద్దను లాక్కోవడమేనన్నారు. రాష్ట్రంలో మూడు ట్రిలియన్ అభివృద్ధి పనుల పేర్లు చెప్పే రేవంత్ రెడ్డి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఎందుకు చెల్లించలేకపోతున్నారని ప్రశ్నించారు. విద్యార్థుల హక్కుల కోసం బిజెపి పోరాటం ఎన్నటికీ ఆగదని, మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్ లో కూడా 40 శాతం కమిషన్లను కోరడమంటే ఇంతకన్నా పనికిమాలిన ప్రభుత్వం మరోకటి లేదన్నారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు, విద్యార్థులకు అనేక హామీలిచ్చి తుంగలో తొక్కారని ఆరోపించారు.గత సంవత్సరం నవంబర్లో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు బందుకు పిలుపునిస్తే కేవలం కంటితుడుపుగా 200 కోట్లు విడుదల చేసిందన్నారు. ఒక్క ఇందూరు జిల్లాలోనే సుమారు 300 కోట్ల నుంచి 400 కోట్లు బకాయిలు ఉందని గుర్తు చేశారు. ఇందూరు జిల్లా నుంచి మొదలైన రణభేరి రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని హెచ్చరించారు.




## ఈ నెల 18 నుండి 20 వరకు విశ్వకర్మల సామూహిక బంద్

### -పనుల ధరల పెంపు, వృత్తి రక్షణకై హుజూరాబాద్ విశ్వకర్మ మనుమయ సంఘం నిర్ణయం.. -20వ తేదీన శాంతియుత ర్యాలీ

**హుజూరాబాద్, జూలై 17 (జనంసాక్షి) :**
ప్రస్తుత జీవన విధానంలో రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, కార్పొరేట్ కంపెనీల పోటీ కారణంగా విశ్వకర్మల వృత్తి తీవ్ర భారంగా మారిందని, ఉపాధి లేక కులవృత్తి దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విశ్వకర్మ మనుమయ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ లో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. విశ్వకర్మల సమస్యల పరిష్కారం, సంఘం అభివృద్ధి, పనుల రేట్లను పెంచుకునేందుకు గానూ ఈ నెల 18 (శనివారం) నుండి 20 (సోమవారం) వరకు మూడు రోజుల పాటు సామూహిక బంద్ నిర్వహించనున్నట్లు సంఘం పట్టణ అధ్యక్షులు నందగిరి శ్రీనివాస్ తెలిపారు. హుజూరాబాద్ పట్టణ సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ బంద్ సందర్భంగా జూలై 18వ తేదీన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ నిర్ణయించిన నూతన ధరల పట్టికను అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే బంద్ ముగింపు రోజైన జూలై 20వ తేదీన విశ్వకర్మల సమస్యలపై శాంతియుత ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు..**
సంఘం నిర్ణయించిన ఈ బంద్‌కు విశ్వకర్మ సోదరులందరూ తప్పనిసరిగా సహకరించాలని, ఎవరైనా సంఘం నిర్ణయాన్ని ధిక్కరించి పనులు చేపడితే వారిపై సంఘం పరంగా కఠిన చర్యలు ఉంటాయని అధ్యక్షులు నందగిరి శ్రీనివాస్, సంఘ కమిటీ సభ్యులు హెచ్చరించారు. బంద్‌ను విజయవంతం చేసి విశ్వకర్మల ఐక్యతను చాటాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశ్వకర్మ మనుమయ సంఘం నాయకులు రావుల వేణు,రాంపల్లి బిక్షపతి, నాయకులు బాణాల వివేకానందచారి, పంచకోత సత్యనారాయణ, ఎదులాపురం సదానందం, సజ్జనపు రవీందర్, చల్లూరి రమేష్, ఉప్పల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుర్కి గ్రామ శివారులో విద్యుత్ షాక్‌తో మేకల కాపరి మృతి

**బోధన్, జూలై 17 ( జనంసాక్షి ) :**
కల్లుర్కి గ్రామానికి చెందిన ఎన్నోల సాయిలు ( 52 ) మృతి చెందినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ రాజ శేఖర్ తెలిపారు. కల్లుర్కి గ్రామ శివారులో మేకలను మోపుతుండగా అదే గ్రామానికి చెందిన కబాలి ప్రకాష్ వ్యవసాయ పొలంలో గట్టుపై నడుచుకుంటూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి, పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు చేయి తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.




### పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో

## ఐదవ తరగతిలో ఐదు సీట్లు ఖాళీలు

**బోధన్, జూలై 17 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణ శివారులోని పాండుఫారంలో గల పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో 2026 -2027 సంవత్సరంకు గాను ఐదవ తరగతిలో ఐదు సీట్లు ఖాళీగా ఉన్నట్లు కేంద్రీయ విద్యాలయం అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతిలో విద్యను అభ్యసించేందుకు ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 23వ తేదీ లోపు కేంద్రీయ విద్యాలయంలో తమ పిల్లల పూర్తి వివరాలతో కూడిన అప్లికేషన్ ఫారాలను అందించాలని వారు కోరారు. అప్లికేషన్ ఫారాలు కేంద్రీయ విద్యాలయంలో అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కేంద్రీయ విద్యాలయం అధికారులు వివరించారు.

## అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటిన గురుకుల విద్యార్థినిలు

**మల్యాల జూలై 17 (జనంసాక్షి)**
తాటిపెల్లి గురుకుల పాఠశాల విద్యార్థినిలు కోరుట్ల మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటారు ఆర్.మనీషా 3000 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్,జి.హారిక 600 మీటర్ల లో సిల్వర్ మెడల్,ఎ.జస్మిక 1000 మీటర్ల పరుగు లో సిల్వర్ మెడల్,ఎన్.సిరి 800 మీటర్ల పరుగులో బ్రాంజ్ మెడల్ సాధించారని, ఆర్.మనీషా, జి.హారికలు జూలై 18 వ తేదీన మెదక్ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పిఈటి మధులిక ప్రకటనలో తెలిపారు. విజేతలను ప్రిన్సిపల్ మానస ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థులు అభినందించారు.



## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

### నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలి : శాస్త్రవేత్త డా.సతీష్ చంద్ర

**కమాన్‌పూర్, జూలై 17, (జనంసాక్షి) :**
ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ సాగు విధానాలపై శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కమాన్‌పూర్, పేరపల్లి, జూలపల్లి, పెంచికల్‌పేట్ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనారం వ్యవసాయ పరిశోధనా కేంద్రం (ఏఆర్ఎస్) హెడ్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర మాట్లాడుతూ.. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వరి సాగు చేయాల్సి వస్తే తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే తెలంగాణ సోనా, కేఎన్ఎం?1638 వంటి రకాలను వెదజల్లే పద్ధతి లేదా డ్రమ్ సీడర్ విధానంలో సాగు చేయడం ద్వారా నీటి వినియోగం, సాగు వ్యయాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. అలాగే పత్తి, కంది, పెసర, మినుము, ఆయిల్ పామ్ వంటి ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం పొడి వాతావరణం నెలకొన్న నేపథ్యంలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉందని, తక్కువ నీటితో అమలు చేయగల బొట్టు (డ్రిప్) పద్ధతుల ద్వారా వాటిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. వెదజల్లే పద్ధతి, డ్రమ్ సీడర్ ద్వారా వరి సాగులో ప్రారంభ దశలో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుందని, విత్తిన 15 నుంచి 25 రోజుల మధ్య కలుపు మొక్కలు రెండు ఆకుల దశలో ఉన్నప్పుడు సిఫారసు చేసిన కలుపు మందులను పిచికారీ చేయడం ద్వారా సమర్థవంతంగా నివారించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు డి. శ్వేత, వి. నవీన్, గ్రామ సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, బొంగోని సదయ్య, పల్లె మాధవి?నారాయణ, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపూనగర్ లో ఎడపల్లి పోలీసుల మన- ఊరు,మన- భద్రత, మన- బాధ్యత

**ఎడపల్లి, జూలై 17 ( జనంసాక్షి ) :**



ఎడపల్లి మండలం బాపూనగర్ గ్రామంలో ఎడపల్లి పోలీసులు, గ్రామ సర్పంచ్ నగనూరి అనురాధ రాజశేఖర్, పాలక వర్గం ఆధ్వర్యంలో మన ఊరు -మన భద్రత- మన బాధ్యత ను నిర్వహించారు. ఈ మేరకు తాడేపల్లి ఎఎస్ఐ షకీల్ గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గ్రామంలోని యువత డ్రగ్స్ కు, గంజాయికి దూరంగా ఉండాలని, వాహనాలను నడిపేవారు తప్పకుండా హెల్మెట్లు వాడాలని, సైబర్ నేరగాళ్ల మోసాల వలలో ఎవరు కూడా చిక్కకుండా జాగ్రత్త వహించాలని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరు చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎఎస్ఐ షకీల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ సర్పంచ్ నగునూరి అనురాధ రాజశేఖర్, వార్డు మెంబర్లు, పోలీసు అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్టీల్ బ్యాంక్ సేవలకు ఏడాది పూర్తి..

### సుందరగిరిలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**చిగురుమామిడి జూలై 17(జనంసాక్షి): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల సమాఖ్య (ఎంఎస్) ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా** శుక్రవారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి,మండలంలోని అన్ని గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యంతోపాటు అనేక ఆరోగ్య సమస్యలు,క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, అందుకే మహిళలు



పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాల్లో జరిగే శుభకార్యాలు, వివాహాలు, ఇతర వేడుకల్లో ప్లాస్టిక్ పాత్రలకు బదులుగా గ్రామ సమాఖ్యల స్టీల్ బ్యాంక్ ద్వారా అందుబాటులో ఉన్న స్టీల్ పాత్రలను వినియోగించాలని కోరారు. అలాగే ప్రతి గ్రామంలోని హోటళ్లలో ప్లాస్టిక్ గ్లాసుల స్థానంలో స్టీల్ గ్లాసులను మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. "ప్లాస్టిక్ వద్దు,పర్యావరణమే ముద్దు", "ప్లాస్టిక్ వద్దు,స్టీల్ వస్తువులే ముద్దు" అనే నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీ-సెర్ప్ ఏపీఎం మండల రజిత,మండల సమాఖ్య అధ్యక్షురాలు గందె రజిత,మాజీ ఎంపీటీసీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పరుశు రాములు,కాంగ్రెస్ నాయకులు కక్కర్ల వెంకటేశం గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లెని సంపత్,గ్రామ వీవోఏలు, స్వశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా కోర్ట్ లో అంతర్జాతీయ న్యాయవాద దినోత్సవ వేడుకలు..

**కరీంనగర్ లీగల్, జూలై 17(జనంసాక్షి):**




కరీంనగర్ జిల్లా కోర్టు లో శుక్రవారం అంతర్జాతీయ న్యాయవాద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా బార్ రూమ్ లో అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్ లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ న్యాయవాదులు ఐక్యంగా ఉండి మన సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. అనంతరం ఆల్ఫోర్స్ ఐఏఎస్ అకాడమీ పాఠశాల విద్యార్థులు కోర్టు కు వచ్చి న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ చంద్రపాటి కిరణ్ కుమార్ ఉపాధ్యక్షులు బండ శివకుమార్, జాయింట్ సెక్రటరీ సుంకె దేవకిషన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బెజ్జంకి శ్రీకాంత్ న్యాయవాదులు నగునూరి పరమేశ్వర్ గౌడ్, పిన్నింటి అశోక్ కుమార్ సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# సీజన్ వ్యాధుల నివారణకు గొర్లకు మేకలకు వ్యాక్సిన్

**ముస్తాబాద్ జులై 17 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ ఆధ్వర్యంలో సీజన్ వ్యాధుల నివారణకు గొర్లకు, మేకలకు వ్యాక్సిన్ వేయడం జరిగింది. మండల పశువుల అధికారి లేరు. వారికి బదులు గోపాలమిత్ర కాంపౌండర్ వ్యాక్సిన్ వేయడం జరిగింది. పశువులకు ఏదైనా జరగడానికి జరుగుతే దానికి బాధ్యులెవరు. మండలంలో పశువుల డాక్టర్ ఉన్నారా లేరా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ముప్పు: ప్రత్యామ్నాయ పంటలే రైతుకు శ్రీరామరక్ష..

## మండల వ్యవసాయ అధికారి అనూష

**ముస్తాబాద్ జులై 17 (జనం సాక్షి)**
భూగర్భ జలాలు అడుగంటుతున్న ప్రస్తుత తరుణంలో ఎల్‌నినో ప్రభావం తోడై రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. రానున్న రోజుల్లో నీటి లభ్యత నానాటికీ క్షీణించే ప్రమాదం ఉన్నందున, రైతులు సాంప్రదాయ వరి సాగుపైనే పూర్తిగా ఆధారపడకుండా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని ముస్తాబాద్ మండల వ్యవసాయ శాఖ అధికారి అనూష సూచించారు. ప్రస్తుతం మండల పరిధిలోని బోరుబావుల్లో నీటిమట్టాలు రోజురోజుకూ పడిపోతుండటం ఆందోళన కలిగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు ఆశాజనకంగా లేకపోవడంతో చెరువులు కూడా పూర్తి స్థాయిలో నిండే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. ఒకవేళ చివరి దశలో అరకొర వర్షాలు కురిసినా జలాశయాలు నిండటం కష్టమేనని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతులు తమకున్న భూమిలో మొత్తం వరి సాగు చేస్తే, పంట చివరి దశకు వచ్చేసరికి నీరందక చేతికొచ్చిన పంట ఎండిపోయి కోలుకోలేని నష్టాలు వాటిల్లే ప్రమాదముందని హెచ్చరించారు.రైతు సోదరులు నష్టాల బారి నుంచి గట్టెక్కడానికి తక్కువ నీటితో పండే మేలైన ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని దుర్గరాజు కోరారు. ముఖ్యంగా జొన్న వంటి తృణధాన్యాలు, పెసలు, మినుములు, కంది వంటి పప్పుధాన్యాలతో పాటు పొద్దుతిరుగుడు, ఆముదం వంటి నూనెగింజల పంటలను సాగు చేయడం ఎంతో శ్రేయస్కరమన్నారు. ఈ ప్రత్యామ్నాయ పంటల వల్ల నీటి పొదుపుతో పాటు పెట్టుబడి భారం కూడా తగ్గుతుందని వివరించారు. కాబట్టి కోనరావుపేట మండల రైతులంతా ప్రస్తుత పరిస్థితులను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని,



వ్యవసాయ అధికారుల సలహాలను పాటిస్తూ సాగు దిశను మార్చుకోవాలని వ్యవసాయ అధికారి అనూష విజ్ఞప్తి చేశారు.

# రైతు బక్కన్న కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**రుద్రంగి జూలై 17 (జనంసాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలో గత మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతు బోయిని బక్కన్న కుటుంబాన్ని బీఆరెస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా బక్కన్న మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఇంటి పెద్దదిక్కు చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు.బక్కన్న ఆత్మకు శాంతి చేకూరలను ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కలిపించాలని కోరారు. ఆయన వెంట వార్డు మెంబర్ ఉప్పులూటీ గణేష్,చెప్యాల గణేష్,దయ్యాల నారాయణ,గొళ్ళెం నర్సింగ్, కోడిగంటి శ్యామ్,గెంటే ప్రశాంత్,బోయిని నాగరాజు,దేవరాజు,బోయిని రాజు,ఉన్నారు.



# పల్ల గుట్టను కాపాడాలని తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

**ముస్తాబాద్ జులై 17( జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలంలోని నామాపూర్, గూడూర్ గ్రామ శివారులో ప్రభుత్వ శివారులో పల్ల కుట్టను కొంతమంది జెసిబి లతో మట్టి తరలించి కబ్జాకు గురి చేస్తున్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు సిపిఐ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గుంటి వేణు తెలిపారు. ఆయనతోపాటు వివిధ గ్రామస్తులు ఉన్నారు.

# పోతుగల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ




**ముస్తాబాద్ జూలై 17 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను ఘనంగా పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అనమేని రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మామిండ్ల ఆంజనేయులు, మెరుగు కిరణ్ కుమార్, కేసుగాని చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ కొండని బాలకిషన్, వార్డు సభ్యుడు జంగ రాజు, ఎన్నారై జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తలారి నరసయ్య, పంచాయతీ కార్యదర్శి దేవరాజు,విద్యాధర్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇంటి కల నెరవేరనున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# "దోస్త్" స్పెషల్ ఫేజ్ ద్వారా డిగ్రీ కోర్సుల్లో దరఖాస్తు కి ఆహ్వానం

**కథలాపూర్ జూలై 17 (జనంసాక్షి)**



"దోస్త్" స్పెషల్ ఫేజ్ లో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ ఏ, బీ కాం.ప్రథమ సంవత్సరం కోర్సుల్లో చేరటానికి ఈ నెల 20 నుంచి 26 వరకు దరఖాస్తు చేసుకోవాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు "దోస్త్"ద్వారా డిగ్రీ కోర్సుల్లో దరఖాస్తు చేసుకోని విద్యార్థులు 400 రూపాయల రిజిస్ట్రేషన్ చార్జి చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటి వరకు వివిధ కళాశాలల్లో సి.సి ఓ.టి.పి ద్వారా చేరిన విద్యార్థులకు మాత్రం ఈ "దోస్త్-స్పెషల్ దశ"లో అవకాశం లేదని ఆయన గుర్తు చేశారు. "ఇంటర్" ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇదే చివరి అవకాశమని,ఈ అవకాశాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకయ్య పిలుపునిచ్చారు.

# స్టీల్ బ్యాంక్ సేవలకు ఏడాది పూర్తి..

## చిగురుమామిడిలో ఘనంగా స్టీల్ బ్యాంక్ సేవల వార్షికోత్సవ వేడుకలు..

చిగురుమామిడి జూలై 17(జనంసాక్షి):
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని మండల సమాఖ్య (ఎంఎస్) ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి,మండలంలోని అన్ని గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలు ముందుండాలని పిలుపునిచ్చారు.ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు,క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఒక కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని,అందుకే మహిళలు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర



పోషించాలని సూచించారు.
గ్రామాల్లో జరిగే శుభకార్యాలు,వివాహాలు, ఇతర వేడుకల్లో ప్లాస్టిక్ పాత్రలకు బదులుగా గ్రామ సమాఖ్యల స్టీల్ బ్యాంక్ ద్వారా అందుబాటులో ఉన్న స్టీల్ పాత్రలను వినియోగించాలని కోరారు. అలాగే ప్రతి గ్రామంలోని హోటళ్లలో ప్లాస్టిక్ గ్లాసుల స్థానంలో స్టీల్ గ్లాసులను మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు."ప్లాస్టిక్ వద్దు - పర్యావరణమే ముద్దు", "ప్లాస్టిక్ వద్దు ? స్టీల్ వస్తువులే ముద్దు"అనే నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్,ఉప సర్పంచ్ లక్ష్మిరాజు యాదవ్,కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్, మండల సీనియర్ నాయకులు పూల లచ్చిరెడ్డి, బాలకృష్ణ చారి,టి-సెర్ప్ ఏపీఎం మండల రజిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు గందే రజిత, కార్యదర్శి కోనేటి స్వప్న, సీసీలు,గ్రామ వీవోఏలు, స్వశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను అతిథులు అభినందించారు.